31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

ఆదివారం,ఆగస్టు 16 ,2026 | పేజీలు : 8

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను

## ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి

- దేశాభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి
- జగిత్యాల కలెక్టర్ బి. సత్య ప్రసాద్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు15:** స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకో వాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలి పారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరిం చుకుని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ జగిత్యాల జిల్లాలోని మూడు ప్రాంతాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తొలుత కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో, అనంతరం జెడ్పీ కార్యాలయంలో జిల్లా ప్రత్యేక అధికారి హోదాలో జాతీయ -2లో

# అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముందుకు

- జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి
- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- కరీంనగర్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి..
- జాతీయ పతాక ఆవిష్కరణ.. స్వాతంత్ర్య సమర యోధులకు సన్మానం
- ఉత్తమ సేవలు అందించిన పలువురు అధికారులకు ప్రశంస పత్రాల అందజేసిన మంత్రి అడ్లూరి





**చురకలు ప్రతినిధి, కరీంనగర్:** రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముందుకు సాగుతుందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కరీంనగర్ లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు మంత్రి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసు గౌరవ వందనం స్వీకరించిన మంత్రి అడ్లూరి స్వాతంత్ర్య సమర యోధులను ఘనంగా సన్మానించారు. కరీంనగర్ జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న అధికారులకు ప్రసంశ పత్రాలను అందజేశారు.ఈసందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా ప్రజలకు, స్వాతంత్ర్య సమరయోధులకు, ప్రజాప్రతినిధులకు, విద్యార్థిని, విద్యార్థులకు, జర్నలిస్టులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.భారత స్వాతంత్ర్య సాధన కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన ఎందరో స్వాతంత్ర్య సమరయోధులను, త్యాగమూర్తులను, రాజ్యాంగ నిర్మాతలను ఈ సందర్భంగా స్మరించుకుందామని స్వాతంత్ర్య సాధనకు పోరాడిన త్యాగధనుల అందరికీ ఈ సందర్భంగా జోహార్లు అర్పిస్తున్నమని మంత్రి తెలిపారు.ప్రజా పాలనలో స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మంత్రి అన్నారు. కరీంనగర్ జిల్లాలో నిర్వహించే అభివృద్ధి సంక్షేమ పథకాలు రాష్ట్రంలో ఆదర్శంగా నిలుస్తున్నారని మంత్రి అడ్లూరి అన్నారు.మహాలక్ష్మి పథకంలో 9 డిసెంబర్ 2023న ప్రారంభించిన పథకం మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యాన్ని జిల్లాలో మహిళలు, బాలికలు సద్వినియోగం చేసుకుంటున్నారని మంత్రి వివరించారు. ఇప్పటి వరకు 8 కోట్ల3 లక్షల ప్రయాణాలు చేసి తద్వారా రూ. 366 కోట్ల 31 లక్షల రూపాయల లబ్ధి పొందినట్లు మంత్రి తెలిపారు.పౌరసరఫరాల శాఖ ద్వారా కరీంనగర్ జిల్లాలో ఇప్పటి వరకు ఒక లక్షా 58 వేల లబ్దిదారులకు 9 లక్షల 23 వేల 755 గ్యాస్ సిలిండర్లను రూ. 500లకు సరఫరా చేయడం జరిగిందని మంత్రి వివరించారు. ఇందుకు గాను 29 కోట్ల 78 లక్షల రూపాయల సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిందని మంత్రి తెలిపారు.గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లలోపు విద్యుత్ వాడే వినియోగదారులందరికి జీరో బిల్లులు జారీ చేస్తోందని జిల్లాలో ఒక లక్షా 71 వేల 622 సర్వీసులకు గాను ఇప్పటివరకు రూ. 182 కోట్ల 30 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిందని మంత్రి వివరించారు."రైతుభరోసా" పథకం ద్వారా ఈ వానాకాలం పంటకు గాను ఒక లక్షా 92 వేల 628 మంది రైతులకు రూ . 206 కోట్ల 82 లక్షల లను జమ చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. సన్నరకం ధాన్యం విక్రయించిన 28 వేల 659 మంది రైతులకు 71 కోట్ల 17 లక్షల రూపాయల బోనస్ జమ చేయడం జరిగిందని మంత్రి తెలిపారు.జిల్లాలో మొదటి విడతలో 10 వేల 506 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని ఇప్పటికే 8 వేల 557 ఇండ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని మంత్రి తెలిపారు. గృహ నిర్మాణాన్ని బట్టి దశలవారీగా ప్రభుత్వం 222 కోట్ల రూపాయలను లబ్ధిదారుల ఖాతాలలో జమ చేసినట్లు మంత్రి తెలిపారు. రెండవ విడతలో ప్రతి నియోజకవర్గానికి 1500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు.అంతేకాకుండా -2లో

# జగిత్యాలను సంక్షేమానికి మోడల్ జిల్లాగా మారుస్తాం

- స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి
- రైజింగ్ తెలంగాణ - 2047 లక్ష్యంగా పని చేస్తున్నాం
- సంక్షేమ పథకాల అమలులో జిల్లా పురోగతి
- రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారోద్దీన్





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 15:** జగిత్యాలను సంక్షేమానికి మోడల్ జిల్లాగా మారుస్తామని, ప్రతి ఒక్కరు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని, రైజింగ్ తెలంగాణ - 2047 లక్ష్యంగా పని చేస్తున్నామని, సంక్షేమ పథకాల అమలులో జిల్లా పురోగతిలో ఉందని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారోద్దీన్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్ లో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి అజరోద్దీన్ పాల్గొని జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ పథకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మంత్రి అజారోద్దీన్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ఐక్యత, అభివృద్ధి పట్ల నిబద్ధతను పునరుద్ధరించుకోవాలని పిలుపునిచ్చారు. సీఎం ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్- 2047 విజన్‌తో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. క్యూర్, ప్యూర్, రేర్ విధానాలతో ప్రజాకేంద్రిత పాలన అందిస్తున్నామన్నారు. రైజింగ్ తెలంగాణ - 2047 లక్ష్యంగా ప్రతి పౌరునికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందించడమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి -2లో

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



-ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పోలీస్ స్టాల్, డాగ్ స్క్వాడ్ ప్రదర్శన

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 15:** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. జాతీయ పతాకావిష్కరణ అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది జాతీయ గీతాన్ని ఆలపించారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులను -2లో

## హుజురాబాద్‌లో కమ్యూనిటీ హాల్ పనులకు భూమి పూజ



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 15 :** హుజురాబాద్ పట్టణంలోని ప్రసిద్ధ హనుమాన్ దేవాలయానికి ప్రత్యేక నిధుల(ఎస్డీఎఫ్) ద్వారా రూ. 20 లక్షలు మంజూరయ్యాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నూతన కమ్యూనిటీ హాల్ భవనానికి శనివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, నియోజకవర్గంలో ఉన్న అన్ని దేవాలయాలకు నిధులు కేటాయించి ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు, ఆలయ చైర్మెన్ కొలిపాక శంకర్, కమిటీ సభ్యులు, ఈఓ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వొడితల ప్రణవ్ జన్మదిన వేడుకలు



**చురకలు విలేఖరి వీణవంక ఆగస్టు 15 :** వీణవంక మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వొడితల ప్రణవ్ బాబు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం పండ్లు స్వీట్స్ పంపిణీ చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి,ఎండీ సాహెబ్ హుస్సేన్,గంగాడి రాజీ రెడ్డి,గంగాడి తిరుపతి రెడ్డి,కొమ్మిడి రాకేష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి లు వావినిల సత్యనారాయణ, కంకణాల జగదీశ్వర్ రెడ్డి,సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్, సర్పంచ్లు జడల శ్రీకాంత్,ఎరాబటి మాతాజీ, అప్పల తిరుమల - శంకర్,అందె శ్రీమతి- కుమార్,ఫ్యాక్ డైరెక్టర్ గూటం సమ్మి రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ మాదాసు సునీల్, ధర్మ కర్త జున్నుతుల మధుకర్ రెడ్డి,మేకల ఎల్లారెడ్డి, చిన్నాల ఐలయ్య,నల్ల కొండల్ రెడ్డి,రాచపల్లి సంపత్, మిర్యాల సమ్మి రెడ్డి,గుంటి రవీందర్, చిలువేరు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...**పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించడం వెనుక ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల అపారమైన త్యాగాలు, పోరాటాలు ఉన్నాయని అన్నారు. ఎన్నో కష్టాలను, అవరోధాలను ఎదుర్కొని, దేశం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయుల పోరాట ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ అని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ స్మరించుకోవాలని, వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం కేవలం హక్కులను అనుభవించడమే కాకుండా బాధ్యతలను నిర్వర్తించాల్సిన బాధ్యతను కూడా మనపై ఉంచిందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు మరింత బాధ్యతాయుతంగా, నిబద్ధతతో సేవలందించాలని, ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ పనిచేయాలని సూచించారు. ప్రతి పౌరుడు తన విధులను నిజాయితీగా నిర్వర్తిస్తూ దేశ ప్రగతిలో భాగస్వామి కావాలని కోరారు. దేశ ఐక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ముందుకు సాగాలని, స్వాతంత్ర్య సమరయోధులు కలలుగన్న అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలను సంక్షేమానికి మోడల్ జిల్లాగా మారుస్తాం

**మొదటి పేజీ తరువాయి...**అజారోద్దీన్ అన్నారు. 2047 నాటికి భారతదేశ పరివర్తనలో తెలంగాణను కీలక రాష్ట్రంగా నిలపడానికి ప్రణాళికాబద్ధ అభివృద్ధి, ప్రజా భాగస్వామ్యంతో ముందుకు సాగుతున్నామని వివరించారు. జిల్లాలో 3 లక్షల 53 వేల 166 మందికి స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తున్నామని, 48 వేల 868 కొత్త కార్డులు మంజూరుచేశామని, 87 వేల 837 మంది పేర్లు కొత్తగా నమోదు అయ్యారని, ఆగస్టు- అక్టోబర్ 3 నెలలకు 1,946 టన్నుల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు.జిల్లాలో చేయూత పెన్షన్లు ద్వారా 2,18,002 మంది లబ్ధిదారులకు ప్రతి నెల 47 కోట్ల పెన్షన్లు. ఆగస్టు 15 నుండి కొత్త పెన్షన్ల దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు.ఇందిరా మహిళా శక్తి పథకంతో 213 కోట్ల 98 లక్షల వడ్డీలేని రుణాలు. 2026-27కు 21 కోట్ల 25 లక్షల వడ్డీ మాఫీ. స్త్రీ నిధి ద్వారా 18 కోట్ల 20 లక్షల రుణాలు మంజూరు చేశామని, స్వశక్తి సంఘాల ఆర్టీసీ బస్సులతో ప్రతి మండల సమాఖ్యకు 70 వేల ఆదాయం వచ్చిందన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా 74 కోట్ల 44 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు వినియోగించుకున్నారని, 14 లక్షల 10 వేల 844 గ్యాస్ సిలిండర్లు 500 రూపాయలకే సరఫరా చేశామని, రూ.44 కోట్ల 79 లక్షల సబ్సిడీ చెల్లిస్తున్నామన్నారు.జిల్లాలో 2 లక్షల 44 వేల 408 సర్వీసులకు 200 యూనిట్లలోపు జీరో బిల్లులతో రూ.208 కోట్ల 26 లక్షలు ప్రభుత్వం చెల్లించిదన్నారు.జిల్లాలో 10,860 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, 2,112 ఇండ్లు పూర్తి అయ్యాయని, 230 కోట్ల 94 లక్షలు చెల్లించామన్నారు.యాసంగి 2025-26లో 444 కేంద్రాల ద్వారా 55 వేల 141 మంది రైతుల నుండి 3 లక్షల 97 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు 745 కోట్ల 13 లక్షలు జమ చేశామని, ఇందిరమ్మ రైతు భరోసా కింద 2 లక్షల 30 వేల 14 మందికి 166 కోట్ల 16 లక్షలు. రైతు బీమా కింద 5,424 కుటుంబాలకు 271 కోట్ల 2 లక్షలు అందించామన్నారు. జడ్పీహెచ్ఎస్ చిల్వకోడూర్, అంతర్గాం, సాతారంలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ 3 అసెంబ్లీల్లో 200 కోట్ల చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షిల్ స్కూల్స్ మంజూరు చేశామని, ప్రీ-ప్రైమరీ నుండి ఇంటర్ వరకు బ్రేక్‌ఫాస్ట్ పథకం త్వరలో ప్రారంభిస్తామన్నారు. 102 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, 6 బస్తీ దవాఖానాల్లో రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 5,767 చికిత్సలకు 23 కోట్లు, టీ డయాగ్నస్టిక్ ద్వారా 3 లక్షల 83 వేల ఉచిత పరీక్షలు నిర్వహించమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వసతి గృహాల్లో డైట్ 200శాతం, కాస్మోటిక్ 40 శాతం పెంచామని, మైనారిటీలకు 598 కుట్టుమిషన్లు, షాదీ ముబారక్ కింద 556 మందికి 5 కోట్ల 56 లక్షలు చెల్లించామని,ఈ-స్కూటర్లకు 51 మందికి 76 లక్షల 50 వేలు ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. పంచాయతీరాజ్ ద్వారా 1,084 కోట్ల 83 లక్షలతో 292 పనులు, 25 లక్షల మొక్కలు నాటడం, 763 చెరువుల్లో 1 కోటి 69 లక్షల చేప పిల్లల పంపిణీ చేశామని, 1 లక్షా 6 వేల 814 మంది నిర్మాణ కార్మికుల నమోదు చేశామాన్నారు. జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు, మీడియా సహకారంతో జగిత్యాలను అభివృద్ధి, సంక్షేమంలో ఆదర్శ జిల్లాగా నిలుపుతామని మంత్రి అజారోద్దీన్ స్పష్టం చేశారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించారు. అనంతరం వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్లు బిఎస్.లత, బి.రాజగౌడ్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో...

**మొదటి పేజీ తరువాయి...**ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలందరికీ, అధికారులకు, సిబ్బందికి ముందుగా 80వ స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ప్రతీ ఒక్కరూ దేశసేవకు పునరంకితం కావాలన్నారు. స్వాతంత్ర పోరాటాన్ని గుర్తు చేసుకోవడం, భారతదేశానికి స్వేచ్ఛ కల్పించిన త్యాగధనులను స్మరించుకోడం మనందరి బాధ్యత అన్నారు. పోలీసు అధికారులు జాతి సమగ్రత, సమాజంలో శాంతి స్థాపనకు కృషి చేయాలన్నారు. ఎందరో మహానుభావులు త్యాగఫలమే ఈరోజు మనందరం స్వేచ్ఛగా, స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపారు. మహానుభావుల త్యాగాలను నిరంతరం స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ దేశ ఐక్యత, సమగ్రత మరియు సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఎస్పీ పిలుపునిచ్చారు. కులం, మతం, ప్రాంతం వంటి భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ దేశ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

**ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పోలీస్ స్టాల్, డాగ్ స్క్వాడ్ ప్రదర్శన....**

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ లో పోలీస్ శాఖ వారిచే ఏర్పాటు చేయబడిన స్టాల్, డాగ్ స్క్వాడ్ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ యొక్క స్టాల్ లో పోలీస్ వ్యవస్థ పనితీరు, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఉపయోగించే అధునాతన సాధనాలు, పోలీస్ శాఖ అవలంబిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం, సైబర్ క్రైమ్, షీ టీమ్స్, ఫ్రింగర్ ప్రింట్, కమ్యూనికేషన్, బాబ్ డిస్పోసల్ టీమ్, ఆయుధాల గ్యాలరీ, డాగ్ స్క్వాడ్, మొదలగు వాటి పై సవివరంగా తెలియజేసేందుకు ఏర్పాటుచేసిన స్టాల్స్ ల ప్రదర్శన అందరిని ఆకర్షించింది ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, రాములు, రవికుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్ వేణు, సైదులు ఇన్స్పెక్టర్లు ఆరిఫ్ అలీ ఖాన్, శ్రీనివాస్, కరుణాకర్, రాజ్ కుమార్, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం...

**మొదటి పేజీ తరువాయి.** ఇంటి పైకప్పు మార్చుకునేందుకు ప్రతి నియోజకవర్గానికి 500 మంది లబ్ధిదారులకు అవకాశం కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇందుకోసం ప్రతి గృహానికి రెండు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందజేస్తామని తెలిపారు. స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా 8 వేల 584 ఇందిరమ్మ ఇండ్లకు మరుగుదొడ్లు మంజూరయ్యాయని జిల్లాలో ఒక లక్ష 32 వేల 229 మంది లబ్దిదారులకు ప్రతి నెలా 30 కోట్ల 60 లక్షల రూపాయల చేయూత పింఛన్లు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అర్హులైన మరింత మందికి కొత్త పింఛన్లు అందించే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఈ నేపథ్యంలో జిల్లాలో అర్హులందరికీ కొత్త పింఛన్లు అందేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు.జిల్లాలో ఇప్పటి వరకు 47 వేల 138 కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగింది. 97 వేల 13 మంది కుటుంబ సభ్యుల పేర్లను కొత్తగా నమోదు చేశామని తెలిపారు. జిల్లాలో 3 లక్షల 22 వేల 198 కుటుంబాలకు గాను ప్రతి నెలా 6 వేల 63 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం రేషన్ దుకాణాల ద్వారా పంపిణి చేస్తున్నట్లు మంత్రి వివరించారు. రేషన్ కార్డు లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు అందించే ప్రక్రియను ప్రారంభించడం సంతోషకరమైన విషయమని రేషన్ కార్డుదారులందరికీ స్మార్ట్ కార్డులు అందేలా జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో జనవరి నుండి ఇప్పటి వరకు 14 వేల 932 మందికి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయించడం జరిగిందని మంత్రి తెలిపారు. 42 కోట్ల 75 లక్షల రూపాయలను ప్రభుత్వం నెట్ వర్క్ ఆసుపత్రులకు చెల్లించినట్లు మంత్రి తెలిపారు."ఇందిరా మహిళా శక్తి" పథకం కింద 93యూనిట్లకు గానూ 2 కోట్ల 65 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా 175 స్వయం సహాయక సంఘాలకు 26 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా ఒక వెయ్యి 706 మహిళా సంఘాలకు 165 కోట్ల 74 లక్షల బ్యాంకు లింకేజీ రుణాలు అందించినట్లు మంత్రి తెలిపారు. ఒక లక్ష 46వేల 610 మంది మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం కొనసాగుతోందని ఈ ఆర్థిక సంవత్సరంలో 374 మహిళా సంఘాలకు స్వంత భవనాలు నిర్మించేందుకు అనుమతి మంజూరు చేశామని మంత్రి తెలిపారు. స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో కరీంనగర్ అర్బన్ లో, గంగాధరలో పెట్రోల్ పంపులు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందుకు అవసరమైన స్థలాలను గుర్తించినట్లు మంత్రి తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల పాటు చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో 4 వేల 290 పెండింగ్ ఫైళ్లను పరిష్కరించినట్లు మంత్రి వివరించారు. 318 గ్రామపంచాయతీల్లో రోడ్డు భద్రత గ్రామసభలు నిర్వహించి 2 వేల 986 మంది సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేసినట్లు మంత్రి వివరించారు.

## జాతీయ జెండా ఎగిరేసిన మాజీ మంత్రి కొప్పుల



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 15 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారంజరిగిన 80 వ భారత స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతా లాపనతో వందన సమర్పణ చేశారు.రాజ్యాంగవిలువలను కాపాడుతూ, సమాజంలో ఐక్యత,సమానత్వం, అభివృద్ధి దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులుచల్లూరి రాంచంద్రం గౌడ్, మాజీ ఏఎంసి చైర్మన్ పత్తిపాక వెంకటేష్,రంగు తిరుపతి,మండల, గ్రామ స్థాయి బిఆర్ఎస్ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇండిపెండెన్స్ డే సందర్బంగా సైనికుడికి సన్మానం



**చురకలు,విలేఖరి,వెల్గటూర్,ఆగస్ట్, 15 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్తంభంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుక పురస్కరించుకొని దేశరక్షణలో సేవలందిస్తున్న ఇదే గ్రామా నికిచెందిన చింతలవెంకటేష్‌ను శాలువాతోసన్మానించి దేశ భక్తిని చాటుకున్నారు. దేశ సేవలో భాగస్వాములైన సైనికులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా పలువురు పేర్కొంటూ వెంకటేష్‌ను అభినందించారు.పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూపల్లిరాజయ్య,ఉపసర్పంచ్ యాగండ్ల గంగయ్య,మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు దుబ్బస్వామి,వార్డు సభ్యులు పాదం అంజలి,గణేష్,కమలాకర్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ బంద్ర మౌనిక,హరి ప్రశాంత్,కాశ సురేందర్,వుంజలి పవన్,ప్రధానోపాధ్యాయులు రవీందర్,ఉపాధ్యాయులు,గ్రామప్రజలు పాల్గొన్నారు.

## సీడీఎస్ కమెండేషన్ కార్డ్ అందుకున్న తోట రమేష్

**- ఇబ్రహీంపట్నం మండలానికి గర్వకారణం**




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఆగష్టు (15) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కోజన్‌కొత్తూరు గ్రామానికి చెందిన భారత సైన్య జూనియర్ కమిషన్డ్ అధికారి తోట రమేష్‌కు 2026 అగష్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతిష్ఠాత్మక చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) కమెండేషన్ కార్డ్ శనివారం లభించింది.సైన్యంలో విధి నిర్వహణలో చూపిన అంకితభావం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు మరియు విశిష్ట సేవలను గుర్తించి ఈ గౌరవాన్ని ప్రదానం చేశారు.దేశ రక్షణలో ఆయన అందిస్తున్న సేవలకు గుర్తింపుగా లభించిన ఈ పురస్కారం కోజన్‌కొత్తూరు గ్రామంతో పాటు ఇబ్రహీంపట్నం మండల ప్రజలకు గర్వకారణంగా నిలిచింది.ఈ సందర్భంగా గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, స్నేహితులు మరియు జిల్లా ప్రజలు తోట రమేష్‌ను అభినందిస్తూ ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తోట రమేష్ సాధించిన ఈ ఘనత యువతకు స్ఫూర్తిదాయకమని పలువురు పేర్కొన్నారు.

# త్యాగధనులను స్మరించుకోడం మనందరి బాధ్యత

**-రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్**



**చురకలు విలేకరి, రాయికల్, ఆగస్టు 15 :** భారతదేశానికి స్వేచ్ఛ కల్పించిన త్యాగధనులను స్మరించుకోడం మనందరి బాధ్యత అని మున్సిపల్ చైర్మన్ కట్కం రవీంధర్ అన్నారు.శనివారం రాయికల్ మండలం ,పట్టణంలోని 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీంధర్,తహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ నాగర్జున, మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో చిరంజీవి,పోలీస్ స్టేషన్లో ఎస్ఐ సుధీర్, మండల విద్యా వనరుల కార్యాలయంలో ఎంఈఓ రాఘవులు, వ్యవసాయ కార్యాలయంలో ఏవో ముక్తేశ్వర్,రాయికల్,భూపతిపూర్ సింగిల్ వుండు కార్యాలయంలో సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, ముత్యంరెడ్డి,ఆయా గ్రామపంచాయతీలో సర్పంచులు జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రవి మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుంచి దేశానికి విముక్తి కల్పించేందుకు ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను త్యాగం చేశారని అన్నారు.1857 సిపాయి తిరుగుబాటు నుంచి ఝాన్సీ లక్ష్మీబాయి వంటి వీరనారులు, వేలాది మంది స్వాతంత్ర్య సమరయోధులు చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు.స్వాతంత్ర్యం నా జన్మహక్కు అని చాటిన లోకమాన్య బాలగంగాధర్ తిలక్, శాంతి, అహింస మార్గంలో స్వాతంత్ర్య ఉద్యమాన్ని శిఖరాగ్రానికి చేర్చిన మహాత్మా గాంధీ, ఆజాద్ హింద్ ఫౌజ్‌ను నడిపిన నేతాజీ సుభాష్ చంద్రబోస్,చిరునవ్వుతో ఉరికంబం ఎక్కిన భగత్‌సింగ్ వంటి ఎందరో మహనీయుల త్యాగఫలమే నేటి స్వాతంత్ర్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ టి. మనోహర్,వైస్ చైర్ పర్సన్ తురగ సౌజన్య, తోపారపు స్రవంతి,భుక్యా రాకేష్ నాయక్,కూనారపు మానస,వేముల మౌనిక,ఎలిగేటి దివ్య,పల్లికొండ గంగాధర్,బత్తిని మహేశ్వరి,మచ్చ గంగ లక్ష్మి,పురె శ్రీధర్,కల్లెడ ధర్మపురి, మేనేజర్ వెంకటి,కో ఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్,సుధవేణి లత,మహేష్, ఇంత్యాస్ పర్వీన్,నాయకులు తురగ శ్రీధర్,మచ్చ శేఖర్,ఎలిగేటి అనిల్,బత్తిని నాగరాజు, తోపారపు సురేష్,కూనారపు భూమేష్, రాము,మెప్మా సిబ్బంది,కార్యాలయ సిబ్బంది,నాయకులు పాల్గొన్నారు.

# యామపుర్ సహకార సంఘం ఇంచార్జి సీఈఓగా రాంప్రసాద్

**-పాలకవర్గం సమక్షంలో బాధ్యతల స్వీకరణ**

**-సీఈఓను సన్మానించిన పాలకవర్గం, రైతులు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఆగష్టు (15) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని యామపుర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఇంచార్జి సీఈఓగా కుంటరాంప్రసాద్ శనివారం బాధ్యతలు స్వీకరించారు.సంఘం కార్యాలయంలో నిర్వహించిన పాలక వర్గం సమావేశం లో సిఇఓగా బాధ్యతలను చేపట్టారు.ఈ సందర్భంగా సంఘం చైర్మన్ అంకతి రాజన్న, డైరెక్టర్లు, రైతులు కలిసి నూతన సీఈఓరాంప్రసాద్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రైతులకు మరింత మెరుగైన సేవలు అందించడంతో పాటు సహకార సంఘ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో డైరెక్టర్లు గుజ్జె గంగాధర్, దోనికెన రాజన్న, గడ్డం శంకర్, కుమ్మరిపెల్లి మల్లేశం,అన్నరపు రాజారెడ్డి, పట్నం నర్సయ్య, బజన్నోల భాస్కర్, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడిపెల్లి మురళి, రైతులు ఖానపూర్ నర్సయ్య, మెత్కురి సత్యంగౌడ్,బుర్రి లక్ష్మీ నారాయణ, గుడ రాజేందర్, నాయిని గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**-ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు**

**-అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (15) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోధుర్, తిమ్మాపూర్,తిమ్మాపూర్ తండా,యామాపూర్,ఫకిర్ కోండాపుర్,వేములకుర్తి, బర్దిపుర్ మూలరాంపూర్,ఎర్దండి, కోమటి కొండాపూర్,వర్షకోండ, డబ్బ,ఎర్రాపుర్, అమ్మకపేట్,కేశాపూర్, కోజన్ కొత్తూరు, ఇబ్రహీంపట్నం, గ్రామాలలో శనివారం 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘణంగా జరిగాయి.ఈ సందర్భంగా తాసిల్ కార్యాలయంలో తాహసిల్దార్ వరప్రసాద్,వ్యవసాయ కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి అకురాజ్ కుమార్,మండల పరిషత్ కార్యలయం లో మండలపంచాయతీ అదికారి సి హెచ్ గణేష్,ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ హరీష్,పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ నవిన్ కుమార్,విద్యుత్ ఉప కేంద్రంలో ఏఈ సతీష్,యామపుర్,ఇబ్రహింపట్నం, తిమ్మపుర్ గ్రామాలలోని సహకార సంఘాలలో సహకార సంఘం చైర్మన్‌లు అంకతి రాజన్న ,ఎనుగు భుమన్న,జిల్లాల పవన్,మార్కెట్ కమిటీలో భోరిగాం రాజు,గ్రామ పంచాయతీ కార్యలయలలో సర్పంచ్ లు,పలు ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలలో కళాశాల కరస్పాండెంట్లు,ప్రదానోపాధ్యాయులు,గ్రామాలలోని కుల సంఘాలు,యువజన సంఘాల ఆధ్వర్యంలో పలుకూడాలలో జాతీయ జెండాలను ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపించి జెండా కు వందనం చేశారు. అనంతరం పలుపాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యకు ప్రాధాన్యం

**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, ఆగష్టు 15:** గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాల విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలంటూ మండలంలోని కోనరావు పేట గ్రామాల్లో 80వ స్వాత్రంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఈ సంవత్సరం పాఠశాలలో నూతనంగా ప్రవేశాలు పొందిన విద్యార్థులకు సర్పంచ్ మారు గంగారెడ్డి 2000 నగదును



ప్రోత్సాహకంగా అందజేశారు. ప్రభుత్వ పాఠశాల హాజరు శాతం పెంచడానికి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని వారు తెలిపారు. అలాగే ఆత్మకూర్ గ్రామాల్లో గత మూడు సంవత్సరాలుగా ప్రతి విద్యా సంవత్సరంలో అన్ని తరగతుల్లో ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు, అలాగే పదో తరగతి లో 100శాతం ఫలితాలు సాధించిన విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన మాసం రాజశేఖర్ (ఎం సి ఆర్ గర్ల్స్ హాస్టల్) తరఫున నగదు రూపంలో రూ.48,000 ప్రోత్సాహకంగా అందించగా ఈ సంవత్సరం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు నగదు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ అత్యధిక మార్కులను సాధించడానికి విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా వారి భవిష్యత్తుకు మరింత బలమైన పునాది వేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నాని వారు తెలిపారు.

## మంత్రికి స్వాగతం పలికిన జిల్లా ఎస్పీ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 15 :** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు జగిత్యాల జిల్లాకు విచ్చేసిన మైనారిటీ సంక్షేమ, ప్రభుత్వ రంగ సంస్థల శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశౌ కక్కుమార్ మంత్రి అజారుద్దీను పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు.

## డిఈ కొత్తూరి గంగారంకు ఉత్తమ ఉద్యోగి పురస్కారం



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 15 :** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జగిత్యాల డివిజన్ పరిధిలో విద్యుత్ శాఖలో డివిజనల్ ఇంజనీర్‌గా విశేష సేవలు అందిస్తున్న కొత్తూరి గంగారంకు ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రం అందజేశారు. జగిత్యాలకు చెందిన గంగారం అందిస్తున్న నిబద్ధతతో కూడిన సేవలకు గుర్తింపుగా మంత్రి అజహరుద్దీన్, జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్, జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ చేతుల మీదుగా ఆయనకు ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కే.గంగారం మాట్లాడుతూ విద్యుత్ శాఖలో నిబద్ధతతో సేవలు అందిస్తే తగిన గుర్తింపు కచ్చితంగా ఉంటుంది. ఈ పురస్కారం తనను మరింత బాధ్యతగా పని చేసేలా ప్రోత్సహిస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది పాల్గొని గంగారంకు అభినందనలు తెలిపారు.

## ముస్త్యాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 15 :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామం లో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రామగిరి మండలం ముస్త్యాల గ్రామం లో మాజీసర్పంచ్ రామగిరి లావణ్య ఆధ్వర్యంలో జాతీయజెండా ఆవిష్కరించడం జరిగింది.అనంతరం దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు క్రమశిక్షణతో, ఉన్నత లక్ష్యాలతో చదువుకుని సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని లావణ్య అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఉప్పసర్పంచ్ బాసి నేని వినోద సత్యనారాయణ రావు హెచ్ ఎం రాజేందర్ వార్డ్ సభ్యులు గోసిక విజయ్ కుమార్ సుందిల్ల శారదా సుందిల్ల కనకతారా గోసిక నర్సయ్య గుమ్మడి మల్లయ్య అంగన్వాడీ అంగన్వాడీ టీచర్ సులోచన వివో సౌజన్య నాయకులు విజేందర్ రెడ్డి రాము రామగిరి నాగరాజు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులుకృష్ణ ప్రశాంత్ రాకేష్ వంశీ సదానందం సాగర్ వెంకటరాజం గడ్డం సమ్మయ్య రఘు పాల్గొన్నారు.

## ప్రశంస పత్రం స్వీకరణ

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 15 :** రామగిరి మండలం ఇంచార్జ్ ఏపిఓగా విధులు నిర్వహిస్తున్న వరకాల మౌనిక ఉత్తమ ఉద్యోగిగా ఎంపికై ప్రశంస పత్రాన్ని 15 ఆగస్టు సందర్భంగా పెద్దపల్లి గ్రామంలో అందుకున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే విజయ రామారావు మరియు జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసపత్రం అందుకున్నారు.ఉపాధిహామీపథకం పారదర్శకంగా నిర్వహించడం తోపాటు విధుల అంకిత భావం పని కోరిన ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించడంలో మరియు రామగిరి మండలం క్షేత్రస్థాయి సిబ్బంది ని ప్రోత్సహించడంతో కృషి చేశారు.

## టీఎన్‌జీఓస్ యూనియన్ కేంద్ర కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ



**చురకలు ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు,15 :** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ నాంపల్లి అదాబ్ హోటల్‌లోని టీఎన్‌జీఓస్ యూనియన్ కేంద్ర కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టీఎన్‌జీఓస్ యూనియన్ కేంద్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను ప్రతిఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. వారు చూపిన దేశభక్తి,సేవా స్ఫూర్తి,ఐక్యతా భావాలను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణతో పాటు ఉద్యోగుల సంక్షేమం, సామాజిక న్యాయం కోసం టీఎన్‌జీఓస్ యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.కేంద్ర ప్రధాన కార్యదర్శి డా. ఎస్.ఎం.హుస్సైనీ ముజీబ్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యం అనేది ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాల ఫలితమని అన్నారు. వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధి,ప్రజాసేవ,ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.దేశ సమగ్రత, ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ ప్రభుత్వ కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషించాలని తెలిపారు.ఉద్యోగుల హక్కులు,సంక్షేమం,సామాజిక న్యాయం కోసం టీఎన్‌జీఓస్ యూనియన్ ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో కేంద్ర అసోసియేట్ ప్రెసిడెంట్లు సత్యనారాయణగౌడ్,వెంకటేష్, కోశాధికారి ఉమా రెడ్డి,కార్యదర్శి శైలజ, ఉపాధ్యక్షులు నజీర్,శ్రీనివాస్,సిటీ అధ్యక్షులు శ్రీకాంత్, హైదరాబాద్ అధ్యక్షులు విక్రమ్‌కుమార్ కురాడి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు శంకర్, చందు,వరలక్ష్మి,అనురాధ,ఉస్మాన్‌భాయ్ ,రామకృష్ణ రెడ్డి,లలిత,నవీన్ పాల్గొన్నారు .జాతీయ పతాకావి ష్కరణ అనంతరం ఉద్యోగులు,యూనియన్ సభ్యులు పరస్పరం స్వాతంత్ర్య దినోత్సవశు భాకాంక్షలు తెలియజేసుకున్నారు.

## ఉత్తమ వ్యవసాయ శాఖ అధికారిగా రాజ్ కుమార్

### -స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ చేతుల మీదుగా సత్కారం



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అగస్టు (15) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ శాఖ అధికారి ఆకు రాజ్‌కుమార్‌కు 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో శనివారం ప్రశంసా పత్రం అందజేశారు.ఇంచార్జి మంత్రి మహమ్మద్ అజారుద్దీన్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ చేతుల మీదుగా ఆయన ఈ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి విశేష కృషి చేయడం, రైతులకు ప్రభుత్వ పథకాలను సమర్థ వంతంగా చేరవేయడం, వ్యవసాయ శాఖ కార్యక్రమాల అమలులో ఉత్తమ సేవలు అందించినందుకు రాజ్ కుమార్‌ను జిల్లా యంత్రాంగం అభినందించింది. అదే కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం రెవెన్యూ శాఖకు చెందిన తోపారపు శ్రీనివాస్ కూడా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు రాజ్ కుమార్‌ను అభినందించి, ఆయన మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## స్వాతంత్ర వేడుకల్లో గ్రామ ప్రథమ పౌరురాలికి అవమానం

### -ఒంటెద్దు పొగడతో వ్యవహరించిన ఆత్మనగర్ ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, ఆగస్టు 15 :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో గ్రామ ప్రథమ పౌరురాలైన సర్పంచ్, ప్రజాప్రతి నిధులను వేదికపైకి ఆహ్వానించకుండా ఒంటెద్దు పొగడగా ప్రధానోపాధ్యాయులు ఒక్కరే జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించిన ఘటన మెట్ పల్లి మండలంలో చర్చనీయాంశంగా మారింది.ఆత్మనగర్ గ్రామంలోని ప్రైమరీ పాఠశాల జెండా ఆవిష్కరణ లో భాగంగా గ్రామ ప్రథమ పౌరురాలైనా సర్పంచ్,స్కూల్ కమిటీ చైర్మన్,ఇతర ప్రజాప్రతినిధులు ఎవరిని పిలవకుండా ప్రధానోపాధ్యాయులు ఒక్కరే కొబ్బరి కాయ కొట్టి జెండా ఆవిష్కరణ చేసుకోవడం అక్కడ ఉన్న అందరిని ఆచార్యనికి గురిచేసింది.సర్పంచ్,ప్రజా ప్రతినిధులను గౌరవించడం కనీస బాధ్యత అని,ఇలాంటి జాతీయ వేడుకల్లో అందరినీ భాగస్వాములను చేయాల్సిన అవసరం ఉండగా అక్కడ ఉన్న వారిని పిలవకుండా జెండా ఆవిష్కరణ చేసుకువడం పై గ్రామస్తులు ,స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి,పాఠశాలల్లో జాతీయ పర్వదినాల సందర్భంగా పాటించాల్సిన ప్రోటోకాల్‌పై స్పష్టత ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రసాభసాగా ఎండపల్లి గ్రామ సభ

### -అభివృద్ధి సమస్యలపై గ్రామస్తుల నిలదీత



**చురకలు విలేకరి ఎండపల్లి ఆగస్టు 15 :** ఎండపల్లి: మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభ రసాభసాగా మారింది.గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలను గ్రామస్తులు సభ దృష్టికి తీసుకువచ్చారు. అధికారులను ప్రశ్నిస్తూ తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మండలానికి మంజూరయ్యే ప్రభుత్వ భవనాలను ఏయే గ్రామాలకు కేటాయిస్తున్నారో స్పష్టత ఇవ్వాలని గ్రామస్తులు కోరారు.ప్రభుత్వ భూముల సర్వే నిర్వహించి భూసమస్యలను పరిష్క రించాలని విజ్ఞప్తి చేశారు.మహిళా సంఘాల భవనాల నిర్మాణం,స్థలాల కేటాయింపు పై కూడా చర్చ జరిగింది.అలాగే గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధులు, పెండింగ్ నిధుల విడుదల, గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై గ్రామస్తులు ప్రశ్నలు లేవనెత్తారు. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర మౌలిక వసతులపై అధికారులు దృష్టి సారించాలని కోరారు.గ్రామ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇచ్చి నిధులు కేటాయించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. సమస్యలపై చర్చ సందర్భంగా కొంతసేపు వాగ్వాదం జరగడంతో గ్రామ సభలో గందరగోళ పరిస్థితి నెలకొంది.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కొమురయ్య, సర్పంచ్ మారం సునీత రెడ్డి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

### 1857 సిపాయిల తిరుగుబాటు ఉద్యమాన్ని

# ఈతరం విద్యార్థులు తప్పనిసరి చదవాలి

**-బిజెపి, సంఘ్ పరివార్ నేతలు, మహనీయుల త్యాగాలను అవమానిస్తున్నారు**
**-మతాలు, భాషలు , సంస్కృతులు వేరైనా, భారతీయత అందరినీ ముందుకు నడిపిస్తోంది**
**-స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్**



**చురకలు ప్రతినిధి, కరీంనగర్, ఆగస్టు 15 :** భారత జాతీయ ఉద్యమ చరిత్రలో ముస్లిం యోధులు, ముస్లిం వీరవనితల త్యాగాలకు, పోరాటాలకు ప్రాధాన్యతను కనుమరుగు చేయడానికి బిజెపి, సంఘ్ పరివార్ శక్తులు, రాజకీయ లబ్ధి పొందాలని, సమయం దొరికినప్పుడల్లా, హిందూ సోదరుల్లో ముస్లింల పట్ల ద్వేషం నింపడానికి విష ప్రచారానికి దిగుతున్నారని అందుకే ఈ తరం సెక్యులర్ హిందువులు, ముస్లిం విద్యార్థులు 1857నాటి సిపాయిల తిరుగుబాటు చరిత్రను చదవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పిలుపు నిచ్చారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలోని ఎంఐఎం పార్టీ కార్యాలయం దారుస్సలాంలో ఎంఐఎం కార్పొరేటర్లు, నాయకులతో కలిసి జాతీయ జెండాను గులాం అహ్మద్ ఆవిష్కరించి, జాతీయ గీతాలాపాన అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర సంగ్రామంలో అమరులైన పోరాడి, జైళ్ల పాలైన మహనీయులను కేంద్ర ప్రభుత్వ పాలకులు అవమాని స్తూనే ఉన్నారని ఆరోపించారు. స్వాతంత్రం సాధించిన తర్వాత దేశం బాగుపడాలని ఆనాటి సమరయోధులు ఆశించినప్పటికీ, స్వాతంత్రం సిద్ధించి ఎనిమిది దశాబ్దాలు గడచిన, మహనీయులు ఆశించిన అభివృద్ధి జరగలేదని, ఇప్పటికీ మనదేశంలో రోడ్లు, కరెంటు, నీళ్లు, పాఠశాలల సౌకర్యం లేని గ్రామాలు ఇప్పటికీ ఉండడం బాధాకరమైన విషయమ న్నారు.నీళ్లు లేక,యువతకు ఉద్యోగాలు లేక,రైతులు అధోగతిపాలై దేశ ప్రజలంతా మొరపెట్టుకుంటుంటే కులాలు, మతాల పేరిట గొడవలు పెట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు బిజెపి నాయకులు కుట్రలు చేస్తూ, సామాన్య ప్రజలను అధోగతి పాలు చేస్తున్నారని విమర్శించారు. పరిపాలించే వారికి దేశం గూర్చి అవగాహన లేకపోవడం వల్లే ఈ సమస్య ఉందని,మన కంటే బలహీనంగా ఉన్న దేశాలతో పోల్చి దేశ వాసులను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. దేశం బాగుపడాలంటే బిజెపినీ గద్దె దించాలని కోరారు. దేశంలో ముస్లింలేకుంటే బిజెపి, సంఘ్ పరివార్ ఉనికే ఉండేది కాదన్నారు. బిజెపి అధికారంలోకి రావడానికి ప్రధాన అస్త్రం కేవలం ముస్లింలేనని చెప్పారు. తమ పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ నాయకత్వంలో సెక్యులర్ శక్తులను కూడగట్టుకొని బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు అలుపెరగని ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. ముస్లింల దేశభక్తిని శంకించే వారికి, ఇండియా గేట్ పై ఉన్న ముస్లిం యోధుల పేర్లే సాక్ష్యమన్నారు. కులాలు, మతాలు, ప్రాంతాలు, సంస్కృతులు వేరైనా, భారతీయత మన అందరినీ ముందుకు నడిపిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి హాఫిజ్ యూసుఫ్, కార్పొరేటర్లు సయ్యద్ ఇబ్రహీం, మాజిద్ హుస్సేన్, మాజీ కార్పొరేటర్లు ఆరిఫ్ అహ్మద్, బాబుజానీ, లింగపల్లి శ్రీనివాస్, వాజిద్ అలీఖాన్, నాయకులు ఫసియుద్దీన్ ఖాలీద్,ఎంఏ సలీం,మన్సూర్ తవక్కలి, మాజిద్ ఉస్మాని, అబ్దుల్ గఫ్ఫార్,ఖాజా మజరొద్దీన్, సాజిద్, సురేశ్,గాలి రాజు,మేరాజ్, సుల్తాన్ మిర్జా,ఆఫ్రోజ్ శమ్స్,యాసర్,ఇమ్రాన్,పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తిమోతి జయరాజు, దయాకర్, సాల్మన్ రాజు, రాజు పాల్, సత్యానందం, విల్సన్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఏఎస్పీ**



**చురకలు ప్రతినిధి,నిర్మల్, ఆగష్టు, 15 :** ఈరోజు 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జాతీయ భావం, దేశభక్తి ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భైంసా ఏఎస్పీ సాయి కిరణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అంతకు ముందు జిల్లా పోలీసు కార్యాలయంలో, ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో పోలీసు అధికారులు,సిబ్బంది జాతీయజెండాను ఆవిష్కరించి వేడుకలు జరుపుకున్నారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బందిని ఉద్దేశించి ఏఎస్పీ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం కోసం ఎన్నో త్యాగాలు చేసిన స్వాతంత్ర్య సమర యోధులను ప్రతి ఒక్కరూ స్మరించు కోవాలని అన్నారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు కలలుగన్న సురక్షిత మైన, శాంతియుతమైన, అభివృద్ధి చెందిన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. పోలీసు శాఖ ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో మరింత సమర్థవంతంగా పనిచేయాలని అన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాల నియంత్రణ,మాదక ద్రవ్యాల నిర్మూలన,మహిళలు మరియు బాలల భద్రత,నేరాల నివారణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ,బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా విధులు నిర్వహించాలని పోలీసు సిబ్బందికి పిలుపునిచ్చారు. ప్రజల విశ్వాసమే పోలీసు శాఖకు ప్రధాన బలమని, ఆ విశ్వాసాన్ని మరింత పెంచేలా ప్రతి పోలీసు ఉద్యోగి క్రమశిక్షణ, అంకిత భావం,బాధ్యతతో విధులు నిర్వర్తించాలని ఏఎస్పీ పేర్కొన్నారు.కార్యక్రమం అనంతరం పోలీసు అధికారులు మరియు సిబ్బంది జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏ.ఓ ఎం.డి.యూనస్ అలీ,నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్,సీఐలు కృష్ణ, సమ్మయ్య,మల్లేష్,ఆర్ఐలు రామ్‌నిరంజన్,త్రిపాల్,శేఖర్, రామకృష్ణ, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, డీపీఓ సిబ్బంది మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**చురకలు ప్రతినిధి,నిర్మల్, ఆగష్టు, 15 :** నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో మున్సిపల్ చైర్మన్ అప్పాల కావ్య, వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, మాజీ మంత్రివర్యులు అల్లోల.ఇంద్రకరణ్ రెడ్డితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గౌరవాన్ని చాటారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గాంధీ పార్క్, ట్యాంక్ బండ్, బుధవార్ పేట్ లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ, వారి



ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమీషనర్, డి.ఈ. హరి భువన్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## శ్రీ ఆదివారహ స్వామి డైరెక్టర్ పుట్టినరోజు వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 15 :** కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన శ్రీ ఆదివరాయ స్వామి ఆలయ డైరెక్టర్ బూస శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఆది వరాహ స్వామి ప్రాంగణంలో శనివారం ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ కు కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించారు. అలాగే పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు తీగల రాజయ్య కొంతం శ్రీనివాస్ చాట్ల రాయమల్లు పిల్లి రాజు, తోపాటు నాయకులు కిషన్ రెడ్డి, సిబ్బంది కాల్వల సంతు, మల్యాల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభా ప్రశంసా పత్రం అందుకున్న మంథని ఏడీఈ



**చురకలు ప్రతినిధి,మంథని, ఆగస్టు 15 :** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ మంథని సబ్ డివిజన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ వంగల వెంకటనారాయణ ఉత్తమ ఏడీఈగా ఎంపికయ్యారు. శనివారం హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి చేతుల మీదుగా ఆయన ప్రతిభా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. విద్యుత్ సరఫరా, వినియోగదారుల సేవలు, రెవెన్యూ వసూళ్లలో విశేష కృషి చేసినందుకు గాను మంథని సబ్ డివిజన్ ఏడీఈ వంగల వెంకటనారాయణకు ఈ అవార్డు దక్కినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా సీఎండి కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు మరింత బాధ్యతతో పని చేసి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. ఏడీఈ వంగల వెంకటనారాయణకు ఈ అవార్డు రావడం పట్ల విద్యుత్ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

## ఎల్లారెడ్డిపేటలో పంద్రాగస్టు వేడుకలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 15 :** ఎల్లారెడ్డిపేట మండలంలో పంద్రాగస్టు వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి, తహసీల్దార్ కార్యాలయం పై పోలీసుల వందన స్వీకారాన్ని స్వీకరించి తహసీల్దార్ సుజాత,జాతీయ జెండా ఎగురవేశారు, ఖఎవతీ పరిషత్ కార్యాలయం పై ఎంపిడిఓ సత్తయ్య, పోలీస్ స్టేషన్ ఎదుట సర్కిల్ ఇన్స్పెక్షన్ ఓ వెంకటేష్ బొప్పాపూర్ మార్కెట్ యార్డ్ ఆవరణలో మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సబేరా బేగం పట్టణ మున్నూరు కాపు సంఘం భవనం పై మున్నూరు కాపు పట్టణ సంఘం ఉపాధ్యక్షులు భాధ పర్శరాములు మండల సంఘం భనంపై మండల అధ్యక్షులు మెడిశెట్టి శ్రీనివాస్ , గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట సర్పంచ్ ఎలగందుల నర్సింలు, సెస్ కార్యాలయంపై డైరెక్టర్ వరస కృష్ణ హోరి, మాజీ జడ్పీటీసీ సభ్యులు చీటీ లక్ష్మన్ రావు కార్యాలయం ఎదుట బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎడ్ల సందీప్,సింగిల్ విండో కార్యాలయంపై అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోహర చార్యులు, విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో కరస్పాండెంట్ ఎండి లతీఫ్ పినాకి ఇంగ్లిష్ మీడియం స్కూల్ లో ప్రిన్సిపల్ కైస్,జాతీయ జెండాలను ఏగురవేశారు.ఈ సందర్భంగా ఆయా పాఠశాల నిర్వాహకులు విద్యార్థులకు నిర్వహించారు,విద్యార్థులకు విద్యా సంస్థలు ఆటల పోటీలు నిర్వహించి పంద్రాగష్టు సందర్భంగా బహుమతులు ప్రధానం చేశారు,ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సరికొత్త నిర్ణయం

**-ఆ గ్రామంలో మద్యం అమ్మితే 50,000 జరిమానా**



**చురకలు ప్రతినిధి, మంథని, ఆగష్టు 15 :** 80వ స్వాతంత్ర దినోత్సవం వేడుకను పురస్కరించుకొని కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ తీసుకున్న నిర్ణయం అభినందనీయమైనది. కన్నాల గ్రామంలో వచ్చే నెల ఒకటో తారీకు నుండి మద్యం అమ్మితే 50,000 జరిమానా కట్టవలసిందిగా శనివారం స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పాలకవర్గ సభ్యులతో కలిసి సర్పంచ్ గట్టయ్య తీర్మానం చేశారు.ఆ తీర్మానం కాపీని మంథని పోలీస్, ఎక్సైజ్ కార్యాలయంలో అందించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గాదె దివ్య సంజీవ్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు కృష్ణవేణి,చంద్రు పద్మ, కీర్తన, సంపత్, రజిత, అనిల్, శ్రావణ్, మాజీ సర్పంచ్ పుల్లారెడ్డి, నాయకులు శ్రీనివాస్, రమేష్ రెడ్డి, శ్రీ వెంకటేశ్వర యూత్ సభ్యులు మహేందర్, సురేష్, వంశీ, శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు కృషి





**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట ఆగష్టు 15 :** ఎల్లారెడ్డి పేట మండలం బండ లింగంపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసే దిశలో భాగంగా 10వ తరగతి విద్యార్థులకు 40 రోజువారి డైరీలను భైరగోని బాల గౌడ్ అందించారు.ఈ డైరీలు విద్యార్థుల హోంవర్క్ ను పిల్లల తల్లిదండ్రులు టీచర్ సంతకం ఉంటుంది కాబట్టి ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరి హోంవర్క్ చేస్తారనే ఉద్దేశంతో ఈ డైరీలో అందించారు.ఇట్టి కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం టీచర్స్ మాజీ ఎంపీటీసీ పరుశురామ్ రెడ్డి మాజీ కోఆప్షన్ నెంబర్ తడకల స్వామి మాజీ ప్రైమరీ స్కూల్ చైర్మన్ కొండే చందర్ కొండే దేవిరెడ్డి కసరవేణి ఎల్లం యాదవ్ పాల్గొన్నారు. పాఠశాల మౌలిక సదుపాయాల కోసం మాజీ ఎంపిటిసి దడిగెల పరశురాం రెడ్డి 5000 రూపాయల ఆర్థిక సహాయం చెయడానికి అంగీకరించారు.

## ప్రశంస పత్రాన్ని అందుకున్న సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్



**చురకలు ప్రతినిధి,కమాన్‌పూర్,ఆగష్టు 15 :** మంథని ఎన్ పి డి సి ఎల్ సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ ఎం ఏ అహద్ ఉత్తమ ఉద్యోగిగా ప్రశంశాపత్రాన్ని అందుకున్నారు. మంథని సెక్షన్లో సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్గా పని చేస్తూ పనుల్లో చురుకుదనం చూయించి వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా చేయడంతో ఆయనను గుర్తించి ఉత్తమ సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్గా ఎంపిక చేశారు. దీంతో పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని పెరేడ్ గ్రౌండ్ లో ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామనారావు , జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, డీసీపీ బి రామ్ రెడ్డి చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా అహద్ కు తోటి ఉద్యోగులు ఏ.ఈ సాయి, లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కనక లక్ష్మణ్,లైన్మెన్ కుమారస్వామి, జేఎల్ఎం వంశీ, స్వామి ,సత్యనారాయణ, కుమారస్వామి, బొడ్డే శ్యామ్, తోపాటు కాంట్రాక్టర్ పిల్లి రాజు తోపాటు అన్ మెన్లు రమేష్, బాపు గౌడ్, సంతోష్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సమాజసేవకు విశ్రాంత ఉద్యోగులు పునరంకితం కావాలి

**-'ప్రణామ్' ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**-సీనియర్ సిటిజన్లకు క్రీడా పోటీలు.. 70 ఏళ్లు దాటిన వారికి ఆత్మీయ సన్మానం**




**చురకలు ప్రతినిధి,హనుమకొండ ఆగష్టు 15 :** విశ్రాంత ఉపాధ్యాయులు, ఉద్యోగులు తమ అనుభవంతో సమాజసేవకు పునరంకితం కావాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హనుమకొండలోని రెడ్‌క్రాస్ 'ప్రణామ్' సీనియర్ సిటిజన్స్ సెంటర్‌లో వయోధికులకు క్యారమ్స్, చెస్, టేబుల్ టెన్నిస్ క్రీడా పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే 70 ఏళ్లు పైబడిన 26 మంది సీనియర్ సిటిజన్లను ఘనంగా ఆత్మీయ సన్మానం చేశారు.ఈ కార్యక్రమానికి పెండ్యాల కొమురయ్య అధ్యక్షత వహించగా, బూర రాజేందర్ సభా సంధానకర్తగా వ్యవహరించారు. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ పి. విజయచందర్ మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల సేవలు సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. విశిష్ట అతిథి పెద్ది వెంకటనారాయణ మాట్లాడుతూ రెడ్‌క్రాస్ ద్వారా బ్లడ్ బ్యాంక్, తలసేమియా సేవలు, మహిళలకు టైలరింగ్ శిక్షణ, అనాథ ఆశ్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి మాజీ రాష్ట్ర అధ్యక్షుడు పులి సరోత్తమ్‌రెడ్డి మాట్లాడుతూ దేశ జనాభా పెరిగిన దృష్ట్యా సామాజిక బాధ్యత మరింత పెరిగిందన్నారు. డిజిటియు రాష్ట్ర అధ్యక్షుడు, క్రీడల కమిటీ సభ్యులు కొమురయ్య పెండ్యాల మాట్లాడుతూ దశాబ్దాల పాటు ఉద్యోగ సేవలు అందించిన వారు ఇకపై సామాజిక సేవలపై దృష్టి సారించాలని కోరారు. 'ప్రణామ్' తరఫున విద్యార్థులకు ఐటీ, ఏఐరంగాలపై అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వలుపదాసు రవీంద్ర, ఎడ్ల కొమురయ్య, ఇమ్మడి సిద్ధేశ్వర్, ఎస్.ఐ. ఇక్బాల్, గుర్భోయిన రాజేందర్, చల్ల గురుగుల దళపతి, పి. అనిల్‌కుమార్, ఆర్. సంపత్, అబ్దుల్లా ఖాన్, నర్సింహారెడ్డి, ఎం. సుధాకర్ సహా సుమారు 110 మంది సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు.

# నిర్మల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**చురకలు ప్రతినిధి,నిర్మల్, ఆగష్టు, 15 :** నిర్మల్ జిల్లాలో 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.జిల్లాలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగురవేశారు. జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో స్వాతంత్ర దినోత్సవ ప్రత్యేక వేడుకలలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవీరేశం హాజరయ్యారు.ముందుగా వేముల వీరేశం జాతీయ జెండాను ఎగురవేసి వేడుకలను ప్రారంభించారు.అనంతరం పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. అనంతరం ప్రభుత్వం జిల్లా ప్రజలకు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను వివరించారు. వేడుకలలో వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన శకటాలను ప్రదర్శించడం జరిగింది. చివరగా వివిధ ప్రభుత్వ శాఖలలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**-జాతీయ జెండాను ఎగురవేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**-ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ప్రశంస పత్రాలు పంపిణీ**



**చురకలు ప్రతినిధి సిరిసిల్ల, ఆగష్టు 15 :** దేశస్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలోని పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య వేడుకలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేసి.. వందనం చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను వెల్లడించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉత్తమ సేవలు అందించిన వివిధ శాఖల అధికారులు, పోలీస్, మున్సిపల్, గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె తదితరులు ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు.

**శకటాల ప్రదర్శన..**

వ్యవసాయ,ఉద్యానవనశాఖ, చేనేత జౌళి శాఖ,మత్స్యశాఖ, వైద్య ఆరోగ్య శాఖ,పశు సంవర్ధకశాఖ,గ్రామీణ అభివృద్ధి శాఖ,అగ్ని మాపక శాఖ,ఆర్టీసీ, గృహ నిర్మాణశాఖ,జిల్లా సంక్షేమ శాఖ, పౌర సరఫరాల,సర్వే అండ్ రెవెన్యూ శాఖ,సిరిసిల్ల,వేములవాడ మున్సిపాలిటీల పనులు,వివరాలు, పథకాలతో రూపొందించినశకటాలు ప్రదర్శించారు.

**స్టాళ్ల ప్రదర్శన**

అలాగే గ్రామీణ అభివృద్ధి శాఖ, వ్యవసాయ, ఉద్యానవన, పోలీస్ శాఖ, 17వ బెటాలియన్, అటవీ శాఖ, లీడ్ బ్యాంక్ తదితర శాఖల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్‌లతో కలిసి పరిశీలించారు. వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు, మంచి శకటాలకు ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులు,నగదు అందజేసారు.

**మహిళా సంఘాల సభ్యులకు ఈ స్కూటీ, ఈ ఆటోల పంపిణీ**

స్త్రీ నిధి ద్వారా జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు ఈ స్కూటీ, ఈ ఆటో లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్,ఎస్పీ అతిథులతో కలిసి పంపిణీ చేశారు.రూపాయలు లక్ష విలువైన ఈ స్కూటీలు 24 మందికి, రూపాయలు 14లక్షల 25వేల విలువైన ఈ ఆటోలను అందజేశారు. 120 కోట్లకు పైగా రుణాలు..855 మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలు రూ. 100 కోట్ల 12 లక్షలు, అలాగే 847 సంఘాలకు స్త్రీ నిధి రూ. 20 కోట్ల 66 లక్షల రుణాలను పంపిణీ చేశారు.

**దివ్యాంగులకు..**

టీవీ సీ సీ స్కీమ్ కింద జిల్లాలోని పలువురు దివ్యాంగులకు ఆటో, హైబ్రిడ్ వీల్ చైర్ అటాచ్మెంట్ పంపిణీ చేశారు. కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన దుంపేటి కుమార స్వామికి ఎలక్ట్రిక్ ఆటో, గుర్రంవాణి పల్లికి చెందిన కంది తిరుమల్ రెడ్డి, ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన కొమిరే పరశురాముకు హైబ్రిడ్ వీల్ చైర్ అటాచ్మెంట్‌ను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీతో కలిసి అందజేశారు. కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ చైర్మన్లు జిందం కళ, పుల్కం రాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి,డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా ప్రణాళిక అధికారి పీబీ శ్రీనివాసా చారి,జిల్లా సంక్షేమశాఖ అధికారి లక్ష్మీ రాజం,ఏవో రాంరెడ్డి,సిరిసిల్ల తహసీల్దార్ మహేష్ కుమార్,వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కోరుట్లలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఆగస్టు ,15 :** కోరుట్ల పట్టణంలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శని వారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వివిధ ప్రభుత్వ కార్యాల యాలు, రాజకీయ పార్టీలు,ప్రెస్ క్లబ్లు ,ముస్లిం మైనారిటీ సంఘాలు,యువజన సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు.కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్ తో పాటు రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీఓ జీవాకర్ రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కృష్ణ చైతన్య జెండాను ఆవిష్కరించారు. కోరుట్ల పోలీస్ స్టేషన్లో సీఐ లక్ష్మీనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ ఇన్గేట్ ఎదురుగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. జమాఅతుల్ ఉలమా-ఏ-హింద్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో సంస్థ అధ్యక్షులు మౌలానా మజార్ ఖాస్మీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకున్నారు. కోరుట్ల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్ ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు లక్ష్మీరాజ్యం జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మజ్లిస్ పార్టీ (ఎంఐఎం) కోరుట్ల కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ జెండాను ఆవిష్కరించారు. బీజేపీ కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అనుపప్ రావు, పట్టణ అధ్యక్షుడుకస్తూరి లక్ష్మీనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా బిలాల్పూర్ ముస్లిం యూత్,దాగ్ బంగ్లా యూత్ రహీంపూర్ యూత్ ఇందాదుల్ యూత్ మహమ్మదీ యపుర ముస్లిం యూత్ ఆధ్వర్యంలోనూ స్వాతంత్ర్య దినోత్సవవేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో ఈద్గా కమిటీ అధ్యక్షుడు ఆస్రార్ జెండాను ఆవిష్కరించారు. హాజీపూర్,రహమత్పూర్, నయీమ్నగర్ , ఆదర్శనగర్,గంగాపేట్, అర్సాత్పూర్, కాల్వగడ్డ, నిజాంపూర్, జామే మస్జిద్, బెండపల్లి తదితర ప్రాంతాల్లోనూ వివిధ సంఘాలు,యువజన సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను దేశ ప్రజలు ఎప్పటికీ మరువరని అన్నారు. దేశ సమైక్యత, సౌభ్రాతృత్వం, శాంతి, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సంగ్రామంలో మహాత్మా గాంధీ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, సర్దార్ వల్లభాయ్ పటేల్, జవహర్లాల్ నెహ్రూ, ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్, డాక్టర్ భీం రావు అంబేద్కర్, డాక్టర్ జాకీర్ హుస్సేన్ తదితరులు చేసిన కృషి, త్యాగాలను ఈ సందర్భంగా వక్తలు గుర్తు చేశారు. హిందూ, ముస్లిం, సిక్కు, క్రైస్తవులతో పాటు అన్ని వర్గాలకు చెందిన అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి దేశం కోసం ప్రాణత్యాగాలు చేశారని పేర్కొన్నారు. వారి త్యాగాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం లభించిందని, వారి సేవలను భావితరాలకు తెలియజేస్తూ దేశభక్తి, ఐక్యతా భావాలను పెంపొందించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వక్తలు అన్నారు. ఈ కార్యక్రమాల్లో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు, సామాజిక సేవకులు, వివిధ మతాలు, కులాలకు చెందిన నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# సెప్టెంబర్ 4న ముస్లిం కమిటీ అధ్యక్ష ఎన్నికలు

## -నోటిఫికేషన్ విడుదల చేసిన ఎన్నికల కమిషనర్ మహమ్మద్ ఇమ్రాన్



**జగిత్యాల, ఆగస్టు 15 :** జగిత్యాల ముస్లిం సెంట్రల్ ఎన్నికల కమిటీ సమావేశం ఎన్నికల కమిషనర్ మొహమ్మద్ ఇమ్రాన్ అధ్యక్షతన శనివారం ముస్లిం కమ్యూనిటీ హాల్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా జగిత్యాల ముస్లిం సెంట్రల్ కమిటీ నూతన అధ్యక్షునిఎన్నికకు సంబంధించి ఎన్నిక నిర్వహణపై ఎన్నికల కమిటీ సభ్యులు చర్చించారు.ఈ సందర్భంగా ఎన్నికల కమిషనర్ మొహమ్మద్ ఇమ్రాన్ మాట్లాడుతూ జగిత్యాల ముస్లిం సెంట్రల్ ఎన్నికల కమిటీ సమావేశాన్ని నిర్వహించామని,జగిత్యాల ముస్లిం సెంట్రల్ కమిటీ నూతనఅధ్యక్షుని ఎన్నికకు సంబంధించి ఎన్నిక నిర్వహణకు కమిటీ సభ్యుల అభిప్రాయాలు తెలుసుకొని, ఎన్నిక నిర్వహణకు చర్యలు చేపడుతున్నామని, సెప్టెంబర్ 4నఎన్నికలు నిర్వహించేందుకు కమిటీ నిర్ణయించిందన్నారు. అనంతరం ఎన్నికల కమిటీ సభ్యులతో కలిసి జగిత్యాల సెంట్రల్ ముస్లిం కమిటీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ సమావేశంలో జగిత్యాల ముస్లిం సెంట్రల్ ఎన్నికల కమిటీ సభ్యులు ఆదిల్ పటేల్, తస్లీమ్ పాషా, అబ్దుల్లా, మాక్బుల్, సయ్యద్ అజీమ్, ముజాహిద్ పాట్వారి, సోహేల్, అఖీల్ ఉద్దీన్ జావీద్, షాజీ ఫెరోజ్, షహేరాజ్ ఉద్దీన్ మోసిక్, ఫజల్ బేగ్, నహీద్, షహెబాజ్, ఆరిఫ్, రూమాన్,కలీమ్ తదితరులు పాల్గొన్నారు.

# 35వ వార్డులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 15 :** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జగిత్యాల మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ జీనత్ పర్వీన్ మున్నా ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని 35వ వార్డులో జాతీయ పతాక ఆవిష్కరణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి టి.జీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మౌలానా ముస్తాక్ అహ్మద్ ఖాస్మీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. 80 సంవత్సరాల స్వాతంత్ర్య భారతంలో మనం సాధించిన ప్రగతి గర్వకారణమని, కానీ ఇంకా సామాజిక సమానత్వం, విద్య, వైద్యం అందరికీ అందాల్సిన అవసరం ఉందన్నారు. యువత దేశ నిర్మాణంలో చురుగ్గా పాల్గొని, అవినీతి రహిత, అభివృద్ధి చెందిన భారతాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు.అనంతరం మౌలానా ముస్తాక్ అహ్మద్ ఖాస్మీ మాట్లాడుతూ స్వాతంత్ర్యం అంటే కేవలం బ్రిటీష్ వారి నుండి విముక్తి మాత్రమే కాదు. పేదరికం, అజ్ఞానం, మత విద్వేషాల నుండి కూడా విముక్తి పొందడమే అసలైన స్వాతంత్ర్యమని , మన రాజ్యాంగం అందరికీ సమాన హక్కులను కల్పించిందన్నారు. అన్ని మతాలు, కులాలు కలిసి సోదర భావంతో జీవించడమే మన దేశ గొప్పతనం అని మౌలానా ముస్తాక్ అహ్మద్ ఖాస్మీ తెలిపారు. అనంతరం వైస్ చైర్ పర్సన్ జీనత్ పర్వీన్ మున్నా మాట్లాడుతూ 35వ వార్డు ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన వైస్ చైర్ పర్సన్ జీనత్ పర్వీన్ మున్నా, మన వార్డును పచ్చదనంతో, పరిశుభ్రతతో, సురక్షితంగా ఉంచడమే మనకు నిజమైన దేశభక్తి అని అన్నారు. మహిళలు, యువత ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకో వాలన్నారు. అందరం కలిసి జగిత్యాలను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుదామని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, విద్యార్థులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఎగురవేసిన కలెక్టర్



**చురకలు ప్రతినిధి సిరిసిల్ల, ఆగస్టు 15 :** భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ జాతీయ జెండాను శనివారం ఎగురవేశారు.భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి.. జాతీయ జెండాను ఎగురవేశారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం, జడ్పీ కార్యాలయం ఆవరణలో ఎగురవేశారు. పలువురు విద్యార్థులకు నోట్ బుక్ లు అందజేశారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్ఓ జయశ్రీ, ఏవో రాంరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రశంస పత్రం అందుకున్న రాయికల్ తహసీల్దార్



**చురకలు విలేకరి, రాయికల్, ఆగస్టు 15 :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాయికల్ తహసీల్దార్ నాగార్జున సేవలకు గుర్తింపుగా మంత్రి అజారుద్దీన్ చేతుల మీదుగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్లో ఉత్తమ ప్రశంస పత్రం అందుకున్నారు. రెవెన్యూ పరిపాలనలో ప్రజలకు అందిస్తున్న సేవలు, ప్రభుత్వ కార్యక్రమాల అమలులో చూపిన చొరవను గుర్తించి ఈ ప్రశంస పత్రాన్ని ప్రదానం చేశారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ తన విధుల్లో మరింత బాధ్యతతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిం చేందుకు కృషి చేస్తానని తెలిపారు.ప్రశంస పత్రం అందుకోవడం పట్ల రాయికల్ పట్టణ,మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు,సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# ప్రెస్ క్లబ్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**చురకలు విలేకరి, మల్లాపూర్ , ఆగస్టు 15 :** మండల కేంద్రం లోని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుగ్గిళ్ల రాజశేఖర్ జాతీయ జెండాను ఎగురవేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు నిమిషకవి రాజేష్, మండల ఉపాధ్యక్షుడు సభావత్ మల్లేష్, ప్రధాన కార్యదర్శి బద్దం శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు వాసం మధుకర్, సింగిరెడ్డి అశోక్ రెడ్డి, బద్దం రాంచంధర్ రెడ్డి, పెంబి మహేందర్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**చురకలు విలేకరి, ఎండపల్లి, ఆగస్టు 15 :** ఎండపల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు,గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఆవిష్క రించి జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తిని చాటుకున్నారు.అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంకితభావంతో పని చేస్తేనే అధికారులకు గుర్తింపు

## -జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 15 :** అంకితభావంతో పని చేస్తేనే అధికారులకు గుర్తింపు లభిస్తుందని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. పోలీస్ శాఖలో విశేషమైన సేవలు అందించి, విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రదానం చేసే అత్యంత ప్రతిష్టాత్మకమైన సేవ, ఉత్తమ సేవ పోలీస్ పతకాలకు ఎంపికైన 10 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పతకాలకు ఎంపికైన అధికారులను ప్రత్యేకంగా అభినందించి, వారికి పతకాలను అందజేసి శుభా కాంక్షలు తెలిపారు.పోలీస్‌శాఖలో నిబద్ధతతో,అంకితభావంతో సేవలంది స్తున్న అధికారులకు ఈగుర్తింపు లభించడం జిల్లా పోలీస్ శాఖకు గర్వకారణమని పేర్కొన్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు కృషి చేసే సిబ్బందికి వారి సేవలకు తగిన గుర్తింపు ఎప్పటికైనా లభిస్తుందన్నారు. కష్టపడి పని చేసే వారికి ప్రభుత్వం మాత్రమే కాకుండా సమాజం నుంచి కూడా గౌరవం దక్కుతుందని తెలిపారు. ఈ పతకాలు కేవలం వ్యక్తిగత గౌరవం మాత్రమే కాకుండా మొత్తం పోలీస్ శాఖకు గౌరవాన్ని తీసుకువస్తాయని అన్నారు. ఇప్పటికే పతకాలకు ఎంపికైన అధికారులు, సిబ్బంది తమ సేవలను మరింత మెరుగుపరుచుకుంటూ ప్రజలకు ఉత్తమమైన పోలీసింగ్ అందించాలని, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, రాష్ట్ర స్థాయి పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, రవికుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, సిబ్బంది పాల్గొన్నారు.

# త్యాగాల ఆదివాసీ కుటుంబాల్లో విష సంస్కృతి నింపిన బీజేపీ సర్కార్



**చురకలు విలేఖరి,పెద్దపల్లి, ఆగస్టు 15 :** అనాది నుండి మహిళను ఆట వస్తువుగా చూస్తున్న పురుషాధిక్య సమాజంలో భాగంగా మారిన బిజెపి సర్కార్ అమాయక ఆదివాసీలను ర్యాంప్ పై నడిపించి ఆదివాసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని సామాజిక కార్యకర్త హుస్సేన్ అభిప్రాయపడ్డారు. ఆదివాసీల పట్ల అంత ప్రేమ ఉంటే వారి జీవితాలను బాగుపరచాలని అంతేకానీ అర్ధనగ్న దృశ్యాలు మధ్య హోయలు ఒలికించారంటూ ఆదివాసీల పై వార్తా కథనాలు అందిస్తున్న వారిపట్ల హుస్సేన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.మానవత విలువలను చాటుకుంటున్న త్యాగదనుల చరిత్రలో భాగమై ఉన్న ఆదివాసి ఆడబిడ్డలను చత్తిస్గఢ్లోని రాయపూర్ లో ప్రదర్శనకు నిలపడం బిజెపి సర్కార్ నీతిమాలిన చర్యగా పేర్కొన్నారు.దేశంలో ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన గిరిజన మహిళలు గొప్ప చరిత్ర కలిగిన ఆదివాసీ బిడ్డలను కించపరచడం సరికాదన్నారు.హక్కులను సంస్కృతులను భాషలను కలలను సంరక్షించాల్సింది పోయి అందుకు విరుద్ధంగా పాలకుల విధానాలకు పరాకాష్టగా చేరిపోయి చత్తిస్గఢ్ రాష్ట్ర బిజెపి పాలకులు ఆదివాసీ మహిళలచే క్యాట్ వాక్యములు రాంప్ వాకింగ్ ప్రదర్శన చేపించడం జరిగింద న్నారు.జల్ జంగిల్ జమీన్ పై హక్కు కోసం అధికారం కోసం ఇజ్జత్ కోసం విప్లవిస్తూ వచ్చిన ఆదివాసి వీరవనితు లను ప్రజల ముందు ప్రదర్శనలు ఇప్పించడం క్షమించరానిదన్నారు. ఈ విధంగా అపహాస్యం చేయడం పాలకు లకే చెల్లిందని అన్నారు.దీనిని ప్రజా స్వామ్యవాదులైన అందరూ ఖండించాల ని ఆయన కోరారు.భారత్ మాతాకీ జై అంటూనే భారత మహిళల మానప్రాణా లను వారితో చెలగాటమాడుతుందే పాలకవర్గీయులు ...డబ్బు అధికారం కోసం ఎంతటి దుర్మార్గాలకైనా కోరుకుంటారని ఈ ఆచరణ స్పష్టంగా అర్థమవుతుందన్నారు.సామ్రాజ్యవాదుల దళారి పెట్టుబడి దారుల దోపిడి వర్గ పాలకుల తమ ప్రయోజనాల కోసం ప్రతి దాన్ని విధించ పరుస్తున్నట్లుగానే భారతదేశ ప్రజల సంస్కృతులు సాంప్రదాయాలను సైతం చేస్తున్నార న్నారు .దేశంలోని ఆయా జాతులు మతాలు కులాలు ఆదివాసి గిరిజనుల పిల్లలకు ప్రత్యేకమైన సంస్కృతి సాంప్రదాయాలు భాషలు కళా సంస్కృతి జీవన విధాలను ఉన్న విషయం తెలిసిందే .వాటన్నింటిని ప్రభుత్వం తన అధికారంతో కాలరాశి అమాయకులైన ఆదివాసి ఆడబిడ్డలను ఇలా స్టేజీల పైన నిలబెట్టి బొమ్మలుగా మార్చడం విడ్డూరమన్నారు.దేశీయ విదేశీ పెట్టుబడుదారుల కార్పొరేట్ ప్రయోజ నాలను పరిరక్షించేందుకు దేశంలోని అన్ని రంగాల్లో అన్ని ప్రాంతాల్లో ప్రజల జీవితాల్లో విష సంస్కృతి సాంప్రదాయా ల్లో విధులు సాగిస్తూ వస్తున్నారన్నారు .డబ్బుకోసం మహిళల చేత నగ్నంగా ,అర్థ నగ్నంగా ముప్పావు నగ్నంగా.. అశ్లీల చిత్రాల ప్రదర్శనలతో మహిళల ను శరీరాలను సరుకుగా మారుస్తున్నా రన్నారు.క్యాట్ వాకులు,ర్యాంప్ వాకులు ,సెక్స్ వీడియోలు క్లబ్బులు ,పబ్బులు బాగా పెరిగి విసురులంకత్వం టచ్ ఫోన్ల సైతం ప్రతి మనిషిని పక్కదారి పట్టిస్తూ చేదు నిజాలు తెలుసుకోవాల న్నారు.అడవుల్లోని ఆదివాసి గూడాలను గుడిసెలనుకాలబెట్టి వారిని అడవుల్లో బంధించి చంపేసి వేలాది మందిని అత్యాచారం చేసిన ఘనమైన చరిత్రను ఆదివాసులు మరచి పోలేదన్నారు.ఈ సామ్రాజ్యవాద సంస్కృతి ఆదివాసీ గుడిసెల్లో వ్యాపిస్తున్నది అన్నారు. లక్షలాదిమంది ఆదివాసి ఇస్తాపితలను గా మారుస్తూ వలస పోతున్న వారి జీవన విధానం సంస్కృతి సాంప్రదా యాలు కలలు విధులు కాపాడలన్నారు .ప్రజా సంస్కృతలను సైతం సంఘటిత పోరాటాల ద్వారా కాపాడుకోవాలని హుస్సేన్ పిలుపునిచ్చారు .ఆదివాసీ మహిళల చేత ర్యాంపు వాకులు క్యాట్ వాక్కులు ప్రదర్శనలు జరిపించడానికి వ్యతిరేకించాల్సిందిగా ఆయన ప్రజాస్వామిక వాదులకు సామాజిక కార్యకర్త హుస్సేన్ కోరారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎంపీ వంశీకృష్ణ



**చురకలు విలేఖరి,పెద్దపల్లి, ఆగస్టు 15 :** పెద్దపల్లి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు.పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణజాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను, జీవితాలను త్యాగం చేసిన స్వాతంత్ర్య సమర యోధులు మరియు మన పెద్దల త్యాగా లను స్మరించుకున్నారు. వారి త్యాగాలు, దేశభక్తి, అంకితభావం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.పెద్దపల్లి ఎడ్యుకేషనల్ సొసైటీ చేపడుతున్న విధానాలు, కార్యక్రమాలను ఎంపీ గారు ప్రత్యేకంగా అభినందించారు. సమాజ అభివృద్ధికి విద్య ఎంతటి కీలక పాత్ర పోషిస్తుందో సొసైటీ నిర్వహిస్తున్న కార్యక్రమాలు స్పష్టంగా తెలియజేసు _న్నాయని ఆయన ప్రశంసించారు. విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధికి అవకాశాలు కల్పిస్తూ విద్యార్థులు, యువత భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు సొసైటీ చేస్తున్న కృషిని అభినందించారు .ఈ కార్యక్రమానికి లిపెద్దపల్లి ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ సజ్జాద్‌అధ్యక్షత వహించి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ వేడుకల్లో ఎం.ఏ. మొయిూద్, సయ్యద్ అలీముద్దీన్, హాది, షుజాత్ బేగ్,ముజాహిద్ తదితర ప్రముఖులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,చిన్నారులు,కంప్యూటర్ విద్యార్థులు మరియు పలువురు పాల్గొన్నారు.దేశ స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహనీ యులను స్మరించుకుంటూ, విద్య, ఐక్యత, సామాజిక బాధ్యత మరియు దేశాభివృద్ధి కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

## హుజురాబాద్లో..

# నేటి నుండి ప్రెస్ క్లబ్ రిలే దీక్షలు



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 15 :** హుజురాబాద్‌లో జర్నలిస్టుల నివాస స్థలాల సమస్య పరిష్కారానికి కోసం ఆదివారం నుండి రిలే దీక్షలు ప్రారంభించనున్నట్టు స్థానిక ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కాయిత రాములు,కామనిరవీందర్ ప్రకటించారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. జర్నలిస్టుల నివాస స్థలాలపై కావాలని కక్షతో కాంగ్రెస్ నాయకుడు స్వామి రెడ్డి కేసు వేశాడని ఆరోపించారు.తాము కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దృష్టికి సమస్యను తీసుకు వెళ్లినప్పటికీ ఇప్పటివరకు పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగు రోజులుగా తాము ఆందోళన నిర్వహిస్తున్నామని ధర్నా రాస్తారోకో చేశామని తహసిల్దార్ ఆర్డీవోలకు వినతి పత్రాలు కూడా సమర్పించామని తెలిపారు.కోర్టులో కేసును ఉపసంహ రించాల్సిన బాధ్యత అధికార కాంగ్రెస్ పార్టీపై ఉందన్నారు. కేసీ క్యాంపులో కావలసినంత ప్రభుత్వ స్థలాలు ఉన్నాయని తమకు ప్రభుత్వం చట్టబద్ధంగా న్యాయబద్ధంగా నివాస స్థలాలను కేటాయించిందని తెలిపారు. పాత్రికేయులు ఇందులో ఇళ్లను కూడా నిర్మించుకున్నారని తెలిపారు. నిరుపేద జర్నలిస్టులపై ఇలాంటి ప్రతీకారాలు మంచివి కాదని అన్నారు. సమస్యను సామరస్య పూర్వకంగా పరిష్కరించు కునేందుకు కాంగ్రెస్ నాయకుడు స్వామి రెడ్డి సహకరించాలని అన్నారు. స్వామి రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపైనే ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్నారని అయినప్పటికీ కాంగ్రెస్ నేతలు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. సమాజ హితం కోసం పనిచేస్తున్న జర్నలిస్టులను శత్రువులుగా చూడడం తగదన్నారు. మూడేళ్లుగా సమస్య పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నామని గుర్తు చేశారు. తమకు మద్దతునిస్తున్న ప్రజా సంఘాలకు ప్రెస్ క్లబ్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. రిలే దీక్షలకు కూడా అందరూ సహకారం అందించాలని కోరారు. పాత్రికేయులంతా రిలే దీక్షలకు రావాలని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**చురకలు విలేకరి,ధర్మపురి, ఆగస్టు 15 :** ధర్మపురి పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వివిధ ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయంలో వివిధ పార్టీల ఆధ్వర్యం లో త్రివర్ణ ప్రతాకాన్ని ఎగురవేసి జండా వందనం చేశారు.నంది కూడలి వద్ద ధర్మపురి పట్టణంలోని వివిధ పాఠశా లల విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరిం చాయి.ధర్మపురి మున్సిపల్ కార్యాలయం లో మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంఘనపట్ల దినేష్,మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్ పర్సన్ చిలుముల లావణ్య, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ ఎరుకొండ శ్రీనివాస్, మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పత్తి రవీందర్ పోలీస్ స్టేషన్ లో సిఐ ఏలపాటి రామ్ నరసింహారెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్డెంట్ రవీందర్, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో ఇన్చార్జ్ సిఐ జమీల్,పట్టణ కాంగ్రెస్ పార్టీ,మున్నూరు కాపు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీపురిశెట్టి రాజేష్, పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు కొంక సుధీర్ అదేవిధంగా వేద సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండాలను ఆయా ప్రతినిధులు ఆవిష్కరించి జెండా వందనం చేశారు.